# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 04 మార్చి, 2025 | పేజీలు : 08


## బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. స్వీకరించిన ఇంజినీరింగ్ నుంచి 13, హెల్త్ సానిటేషన్ 6, ప్రాపర్టీ టాక్స్ 8, టౌన్ ప్లానింగ్ 31, మంచినీటి సరఫరా 4, హార్టికల్చర్ 1 మొత్తం 63 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, హెచ్ఓలు రమేశ్, లక్ష్మారెడ్డి, ఇన్‌ఛార్జి సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.




## పంట పొలాలకు నీరందించాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామలో ఎండిపోతున్న పంట పొలాలకు నీరందించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన గుత్తి రాములు, మల్లమ్మ దంపతులకు చెందిన 10 ఎకరాలు, గానుగుపహాడ్ చెందిన నిమ్మల భాస్కర్‌కు చెందిన ఐదు ఎకరాల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఒక్క ఎకరం కూడా ఎండిపోలేదన్నారు. ఇప్పుడు జనగామ ప్రాంతంలో వేసిన పంటలు అన్ని ఎండిపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. అప్పుడు ఒక గంటల కూడా కరెంట్ పోలేదని, ఇప్పుడు కరెంట్ కోతలతో పంట పొలాలు ఎండిపోతు

తరువాయి 2లో

## మానుకోటలో తూనికలు కొలతల శాఖ దాడులు



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మానుకోటలో జిల్లా తూనికలు కొలతలు శాఖ అధికారులు, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం పలు దుకాణాల్లో దాడులు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రముఖ వస్త్ర దుకాణ కాసం పుల్లయ్య మాల్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బాక్స్ఐటెమ్ చీరలను తనిఖీ నిర్వహించారు. కంపెనీ పేరు లేని బాక్స్ చీరలను విక్రయించడం నిబంధనలకు విరుద్ధమని ఈ సందర్భంగా తూనికలు కొలతల శాఖ అధికారి విజయకుమార్ తెలిపారు. అలాగే నీలం ఎలక్ట్రికల్ షాపులో కంపెనీ పేరులేని కరెంట్ వైర్స్ బాక్స్‌లను తనిఖీ చేసి వాటిని సీజ్ చేసి రెండు చోట్ల కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీ సందర్భంగా వినియోగదారుల సమాచారం కేంద్రం జిల్లా అధ్యక్షులు వింజమూరి సుదాకర్ మాట్లాడుతూ జిల్లాలో పలు ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో కూడాదాడులు నిర్వహించాల్సి ఉందని, కల్తీ ఫుడ్‌తో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని, అలాగే రోడ్లపై కూడా టిఫిన్ సెంటర్లలో కమర్షియల్ గ్యాస్ సిలెండర్లు వాడాల్సింది పోయి డొమెస్టిట్ సిలెండర్లు వాడుతున్నారని,అది చట్టరీత్యానేరమని తెలిపారు. ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో కూడా హోటల్స్, రోడ్లప్రక్కన టిఫిన్ బండ్లు తప్పకుండా కమర్షియల్ గ్యాస్ సిలెండర్లు మాత్రమే వాడాలన్నారు.లేనట్లయితే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. వినియోగదారులు కూడా ఎప్పటికప్పుడు ఎలర్ట్‌గా ఉండాని, నాణ్యత లేని వస్తువులు అమ్మినట్లయితే వారిపై పిర్యాదు చేయాలని, అలాగే ప్రతి వస్తువుకూ బిల్లులు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ దాడుల్లో వినియోగదారులు సేవా కమిటి జిల్లా సభ్యులు జానీ , సిబ్బంది పాల్గొన్నారు.





దేవతామూర్తుల నామస్మరాలతో మార్మోగిన ఒడిత

ఆలయాల అభివృద్ధికి కృషి
స్థానిక ఎమ్మెల్యే జిఎస్ఆర్

# ధ్వజస్తంభాల ప్రతిష్ఠ

**ప్రజాపక్షం/చిట్యాల:** కాకతీయులనాటి ఆలయాలకు మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి చేయిస్తానని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆలయ సన్నిధిలో గ్రామస్తులకు మాటిచ్చారు. మండలం లోని ఒడితల గ్రామంలో సోమవారం వేణుగోపాలస్వామి, శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొనగా ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం తెలిపి సాల్వలతో సత్కరించారు.అనంతరం దేవతామూర్తుల దర్శనం చేసుకున్నారు. చిట్యాల మండలంలోని ఒడితల గ్రామంలో మూడు రోజుల నుండి శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం, శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం,బద్ది పోచమ్మ తల్లి దేవాలయాలల్లో ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతంగా కొనసాగాయి. ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేణుగోపాలస్వామి, రామలింగేశ్వరస్వామి, బద్ది పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని

తరువాయి 2లో

# కెయు దూరవిద్యలో ప్రామాణిక పుస్తకాలు..

## ఎస్‌డిఎల్‌సి డైరెక్టర్ ప్రొఫెసర్ బి. సురేష్ లాల్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కేయూ దూర విద్యా కేంద్రం ప్రామాణిక పుస్తకాలను ప్రచురిస్తుందని, అభ్యర్థులందరూ వాటిని సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని కేయూ ఎస్ డి ఎల్ సి డైరెక్టర్ ప్రొఫెసర్ బి .సురేష్ లాల్ ఉద్బోధించారు. సోమవారం కేయూ దూరవిద్య కేంద్రంలో కేయూ ఆర్ట్స్ కోర్సులు కోఆర్డినేటర్ డాక్టర్ కొట్టే భాస్కర్ నేతృత్వంలో కొత్త తెచ్చిన సెమిస్టర్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ లాల్ మాట్లాడుతూ.. కాకతీయ యూనివర్సిటీ ఈ సంవత్సరం నుంచి డిగ్రీ, పీజీ కోర్సుల్లో సెమిస్టర్ విధానం ని తీసుకువచ్చిందన్నారు. సెమిస్టర్ కోర్సులకు అనుగుణంగా నిపుణులైన ప్రొఫెసర్లు, అధ్యాపకులతో ప్రామాణిక గ్రంథాలను వెలువరించినట్లు తెలిపారు. కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకున్న ప్రతి విద్యార్థికి ప్రామాణిక పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులందరూ పుస్తకాలను తీసుకొని చదువుకోవాలన్నారు. గతంలో దూర విద్య పుస్తకాలు చదివి అనేకమంది సివిల్ సర్వీస్ తో పాటు గ్రూప్ 1 గ్రూప్ 2 ఇతర పోస్టులను సాధించారని వివరించారు. దేశంలోని అన్ని యూనివర్సిటీల కంటే కాకతీయ యూనివర్సిటీలో అతి తక్కువ ఫీజులతో డిగ్రీ ,పీజీ తో పాటు ఇతర ప్రొఫెషనల్, సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నట్లు వివరించారు. ఉత్తర తెలంగాణలోని పేరు ప్యాఖ్యతి గాంచిన కాకతీయ యూనివర్సిటీలో రెండో విడత అడ్మిషన్లు చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్, ఆఫ్లైన్ పద్ధతిలో అడ్మిషన్లు పొందవచ్చునన్నారు. అడ్మిషన్లకు మార్చ్ 24 వరకు అపరాధ రుసుము లేకుండా గడువు ఉందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు కేయూ దూరవిద్య కేంద్ర వెబ్సైట్లో చూడాలని సూచించారు. ఎస్ డి ఎల్ సి ఆర్ట్స్ కోర్సుల కోఆర్డినేటర్ డాక్టర్ కొట్టే భాస్కర్ మాట్లాడుతూ.. తెలుగు, హిందీ, సంస్కృతం సబ్జెక్టులలో అత్యధికమంది చదివి ఉద్యోగాలు సాధించారని చెప్పారు. సెమిస్టర్ల వారీగా సెలబస్ లో ప్రామాణిక గ్రంథాలను తెచ్చామన్నారు. నిపుణులైన అధ్యాపకులు పాఠ్య రచయితలుగా ఉన్నారని స్పష్టం చేశారు. అభ్యర్థులు పుస్తకాల చదువుకుని వృద్ధిలోకి రావాలన్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఎస్ డి ఎల్ సి బుక్స్ స్టోర్స్ ఇన్చార్జి డాక్టర్ తాటి కాయల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగిన వృద్ధుడు మృతి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల బక్కయ్య పురుగుల మందు తాగడంతో ఆరోగ్యం క్షీణించి మంగళవారం మృతిచెందాడు. మృతుని కొడుకు రాచర్ల భద్రయ్య పిర్యాదు ప్రకారం.. గ్రామ శివారులోని సర్వే నంబరు 87,89లో 1.06గుంటల భూమి బక్కయ్య అన్న కొడుకు మాజీ సర్పంచు రాచర్ల సారయ్య అక్రమ పట్టా చేసుకున్నాడు. భూమి తమ పేరా పట్టా చేయాలని పలుమార్లు పంచాయితీలు పెట్టిన సారయ్య నిరాకరించాడు. గతనెల 17న బక్కయ్య అన్న కొడుకైన సారయ్య ఇంటికి వెళ్లి మా భూమి మాకు పట్టా చేయపోతే పురుగుల మందుతాగి చచ్చిపోతానని బతిమాలాడు. ఈ క్రమంలో సారయ్య భార్య పద్మ చెప్పు చిపురుతో కొట్టి, నువ్వు చచ్చిన మాకేకాదని తిట్టింది. మనస్థాపం చెందిన బక్కయ్య అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. కాగా సోమవారం ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## మహిళా దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలి

### జిల్లా సంక్షేమాధికారి కె.శిరీ



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఈ నెల మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక అనుమతితో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయం తో మన జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి మార్చి 5, 6వ తేదీల్లో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి కె.శిరీష తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో నిర్వహించే ఈ క్రీడలలో భాగంగా షటిల్, టెన్నికాయిట్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, అంత్యాక్షరి, క్యారమ్స్, చెస్, సింగింగ్ వంటి వివిధ ఇండోర్, ఔట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ములుగు జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఇట్టి క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## గంజాయితో పట్టుబడిన యువకులు



**ప్రజాపక్షం/గూడూరు:** తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని ఉద్దేవంతో గంజాయి రవాణా చేస్తూ ఇద్దరు ముకులు పోలిసులకు పట్టుబడిన ఘటన సోమవారం మహబూబాబాద్ జీల్లా గూడూరు మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మమబూబాబాద్ ఎస్పీ సుదీర్ రామ్నాద్ కేకన్ డిఎస్పి సూచనల మేరకు గూడూరు మహబూబాబాద్ మధ్యలో మట్టెవాడ క్రాస్ రోడ్డు మచ్చర్ల గ్రామాంలో పోలీసులు గంజాయి తరలిస్తూరని ముందుస్తు సమాచారంతో వాహనాలను తనిఖి చేస్తుండగా ద్విచక్ర వాహనం మీద ఇద్దరు వ్యక్తులు సుమారు 05.440 కీజీల ఎండు గంజాయితో పట్టుబడ్డారు. కాగా వారు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు నుండి గూడూరు తీసుకువచ్చి మహబూబాబాద్ లో అమ్మడానికి వెళ్తూ మార్గమధ్యంలో పోలిసులకు చిక్కారు ఈ సందర్బంగా నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. గూడూరు మండలానికీ చెందిన మేడ సుజీత్ తండ్రి నారయణరావు 21సంవత్సరాలు కాగా భూక్య మునేష్ తండ్రి వీరన్న వయస్సు 23 సంవత్సరాలు పోనుగోడు గ్రామ వాసీగా గుర్తించారు వారి దగ్గర నుండి 05.440 కిలోల ఎండు గంజాయి సుమారు 2.72.000 విలువ గల గా గుర్తించారు నింతుల నుండి బైకు రెండు స్మార్ట్ పోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్బంగా మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు మాగ్లాడుతూ మీడియ వారు సహకరించాలని గంజాయి డ్రగ్స్ గురించి ఎలాంటి సమాచారం ఇవ్వాలని అన్నారు,గంజాయి డ్రగ్స నిర్మూలనలో మీరు కూడా భాగస్వాములుగా ఉండి ఉన్నత భవిష్యత్తు కోరుకు పాటుపడాలని అన్నారు .ఈ ఆపరేషన్ లో గూడూరు సీఐ సూర్య ప్రకాష్ ఎస్ఐ గిరిధర్ రెడ్డి ఎఎస్ఐ బిచ్చనాయక్ రాజేష్ ప్రణీత్ అమ్మురు సూదాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సారం



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** అనారోగ్యంతో మృతి చెందిన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రాంతీర్థం గ్రామానికి చెందిన మాట్లా స్వామి కుటుంబానికి నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి తనయుడు అవియుక్తరెడ్డి రూ?10వేల ఆర్థిక సహకారం అందించి మానవాతం చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అదుకుంటదని అనారోగ్యంతో మృతి చెందిన మాట్లా స్వామి కుటుంబానికి వెంటనే తన పార్టీ నాయకులతో అవియుక్తరెడ్డి పది వేల రూపాయలను అందించి అదుకున్నట్లు యూత్ కాంగ్రేస్ పార్టీ నాయకులు పురుషోత్తం సురేష్ తెలిపారు. మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు మాలోతు మోహన్ ,బత్తిని మహేష్ ,బేతి భరత్ ,స్వామి ,రవి ,బిక్షపతి ,రాజేష్ , అరుణ్,అరవింద్ ,రఘు తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

### వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు



**ప్రజా పక్షం/వెంకటాపూర్ :** ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు అన్నారు మండలంలోని లక్ష్మీ దేవి పేట మండల ప్రజా పరిషత్ పాఠశాలకు నేస్తం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు రూ.25000 లు విలువచేసే ఆల్ ఇన్ వన్ డిజిటల్ ప్రొజెక్టర్ను సోమవారం భోజన విరామ సమయంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. లక్ష్మీ దేవి పేటలో ని పాఠశాలకు డిజిటల్ బోధన కోసం ఉపాధ్యాయులు కోరగానే ప్రియనేస్తం ట్రస్ట్ ఫౌండర్ పింగిలి నాగరాజు ప్రొజెక్టర్ను అందించడం అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లాలో నిరుపేద విద్యార్థుల అభ్యున్నతి కోసం నాగరాజు చేస్తున్న సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చే వారిని వారికి విలువలతో కూడిన విద్యను అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కోరారు. నర్సింగాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎండి సర్వర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజేందర్, కార్యకర్త అలుగోది శ్రీకాంత్, సీనియర్ ఉపాధ్యాయులు సలేంద్రం, సాంబయ్య, అంగన్వాడీ టీచర్ మద్దెల సంధ్య, ఆయా స్వరూప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభాల ప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

కోరుకున్నారు. ఒడితల గ్రామంలోని కాకతీయుల కాలం నాటి పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చెరువు నుండి ఆలయాలకు రోడ్డును వేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు అంగరంగ వైభవంగా పండగ వాతావరణం లో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కృష్ణయ్య, జిల్లా నాయకులు చిలుకల రాయకుమురు, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, మాజీ ఎంపిటిసి దబ్బట అనిల్, ఒడితెల దేవాలయ కమిటీ చైర్మన్ కత్తి సతీష్, మాజీ సర్పంచులు సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కామిడీ రత్నాకర్ రెడ్డి, గజ్జి రవి, సాంబలక్ష్మి భద్రయ్య, పట్టేం శంకర్,మహిళ నాయకురాలు మెరుగు స్వరూప, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆలయ పూజారులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు నీరందించాలి

(మొదటి పేజీ తరువాయి)

న్నాయన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల అసహానం వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. ఇర్రిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించి జనగామ రైతులకు సాతునీరు అందించాలని కోరారు.

**రైల్వే అండర్ పాస్ పరిశీలన**

జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీ వద్ద కొనసాగుతున్న రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. పై నుండి వచ్చే నీరు వెళ్లిపోయే విధంగా కాల్వ నిర్మాణం జరుగుతుండడంతో పలు సూచనలు చేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

**బిఆర్‌ఎస్ నాయకురాలకు ఎమ్మెల్యే సంతాపం**

జనగామ పట్టణంలోని 12వ వార్డుకు చెందిన బిఆర్‌ఎస్ సీనియర్ నాయకురాలు కుందారపు పార్వతమ్మ గుండె నొప్పితో మరణించగా విషయం తెలుసుకున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతురాలి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరమార్శించారు.

## నాగార్జున శర్మను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**ప్రజాపక్షం/సంగెం :** కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగెం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగార్జున శర్మను సోమవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహప్రతిష్టాపన ఐదురోజుల మహోత్సవ కార్యక్రమంలో బాగంగా నేటివకు మూడవరోజుకు చేరగా వేదపండితులు మంత్రోచ్చారణతో గణపతిపూజా,గౌరీ పూజా,రక్షబంధనం,అఖండ దీపారాధన,కళశస్థాపన,అగ్నిప్రతిష్ట హోమం కార్యక్రమాలతో పాటుగా ప్రత్యేకంగా దంపతుల పూజలు నిర్వహించి అమ్మవారికి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో కమిటీ సభ్యులు కత్తి సుధాకర్‌గౌడ్,ఉపాధ్యక్షుడు కమ్మగోని ప్రభాకర్‌గౌడ్,మాజిఎంపిటిసి వెంకటేశ్వర్లు,గ్రామస్తులు,అర్చకులు గౌడకులస్థులు తదితరులు పాలొన్నారు.

# ఘనంగా నల్లెల్ల కుమారస్వామి ద్వితీయ వర్ధంతి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి** : జిల్లా కేంద్రానికి చెందిన దివంగత నల్లెల కుమార్ ద్వితీయ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర యువజన అధ్యక్షులు ధనసరి సూర్య హాజరై కుమారస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఆయన మాట్లాడుతూ, 2018 లో బిఆర్ఎస్ గాలి వీచినపుడే కాంగ్రెస్ పార్టీ జెండాను ములుగు గడ్డ మీద ఎగురవేసిన ఘనుడు కుమార స్వామి చిన్న నాటి నుండి పెద్దల వరకు అందరి నోట్లో నాలుకల, ములుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడు నల్లెల్ల కుమార స్వామి అని అన్నారు. అలాగే అతని కుమారుడు నల్లెల్ల భరత్ ను పరామర్శించారు. అలాగే అతను ములుగు జిల్లా అధ్యక్షునిగా పనిచేసినప్పుడు మంత్రి సీతక్క ను ఎమ్మెల్యేగా గెలిపించి ఘనత అతనికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా ఎస్సి అధ్యక్షులు దాసరి సుధాకర్, కార్మికశాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి మాజీ సర్పంచ్ ఎండి.అహ్మద్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## కబడ్డీ ట్రోఫీ గెల్చుకున్న వాగ్దేవి ఇంజినీరింగ్ విద్యార్థులు



**ప్రజపక్షం/సంగెం**: ఈనెల 1 నుంచి 2 తేదీల్లో వరంగల్‌లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నిర్వహించిన ఇన్విటేషనల్ ఇంటర్ కాలేజ్ టోర్నమెంటులో మొదటి సంవత్సరం నుంచి చివరి సంవత్సరం వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ బాలుర విద్యార్థులు కబడ్డీలో మొదటి బహుమతిని గెలుచుకోగా జట్టు సభ్యులకు ట్రోఫితోపాటు బంగారు పతకాలు, సర్టిఫికెట్లను అందుకున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తమ కళాశాలలో విద్యార్థులకు వివిధ రకాల క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. చదువుతోపాటు కళాశాలలో ఇంటర్ బ్రాంచ్ టోర్నమెంట్ల ద్వారా వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సీహెచ్ వాణిదేవి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ అజయ్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు బానోతు పవన్, కత్తుల శ్రీకాంత్, అంబటి నాగరాజు, షకీర్, కళాశాల కబడ్డీ పురుషుల జట్టు కెప్టెన్ రంజీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/టేకుమట్ల**:భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు టేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో అంకుశ పూర్ గ్రామ నూతన బిఆర్ఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా గిరవేన భాస్కర్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మేకల శ్రీకాంత్, కుకట్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా చిలుక రమేష్, సంయుక్త కార్యదర్శిగా బండి కుమార్, మేకల అనిల్ సహాయ కార్యదర్శి గా తిప్పి రెడ్డి రవీందర్ రెడ్డి, పండుగ ఓదెలు, మేకల సురేందర్, కోశాధికారిగా పండుగ ఐలయ్య, ప్రచార కార్యదర్శిగా గుర్రపు సందీప్, ముఖ్య సలహాదారులుగా నందికొండ రామ్ రెడ్డి, పోతనవేన ఐలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. గ్రామ శాఖ నూతన అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, మాజీ ఎంపీపీ పోతనవేన ఐలయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బందెల నరేష్, మాజీ ఎంపిటిసి పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, మారం లింగారెడ్డి, గువ్వడి లక్ష్మణ్, మేకల రాజు, నానవేణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను నిరసించండి

### ఎఐకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్** : దేశంలో సామాన్య ప్రజలపై భారాలను మోపుతూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే మోడీ సర్కార్ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ పోరాడాలని ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపునిచ్చారు. సోమవారం రామనగర్ లోని సుందరయ్య భవన్ లో సిఐటియు, ఏఐఏడబ్ల్యూ, ఏఐకెఎస్ హనుమకొండ జిల్లా క్షమిటీల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రజలపై భారాలు అనే అంశంపై జిల్లా సెమినార్ సారంపల్లి వాసుదేవరెడ్డి టీ ఉప్పలయ్య నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సెమినార్ కు ముఖ్య వక్తగా హాజరైన ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ బడ్జెట్ లోటును పూడ్చేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47 వేల కోట్ల రూపాయల విలువ చేసే వాటాలను విక్రయించాలని ప్రతిపాదించారని భీమా రంగంలో 74 శాతం నుండి 100 శాతం వరకు విదేశీ పెట్టుబడులను అనుసరిస్తూ దేశీయ బీమా రంగాన్ని ప్రమాదంలో పడేసిందని ఆయన విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో పారిశ్రామిక రంగానికి 5300 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన నవరత్నాలు దేశంలో ఉన్న 78 మినీ రత్నాలను ప్రైవేటీకరించడం అమ్మివేయడం కార్మిక సంస్కరణలు వేగవంతం చేసే చర్యలు చేపట్టారని తక్షణమే వాటిని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్,సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో ఏటా 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్తున్నాయి కానీ రాష్ట్రానికి సంబంధించిన ప్రధానమైన ప్రాజెక్టులకు నిధుల ప్రతిపాదన మాత్రం బడ్జెట్లో లేదని వారు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర బిజెపి ప్రభుత్వంలో మంత్రులుగా 8 మంది ఎంపీలు పార్లమెంటులో తెలంగాణ నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నారని వారు తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడుతామని ఫోజులు కొట్టి తెలంగాణకు ఈ బడ్జెట్లో ఏం తీసుకువచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఏడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య, సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ బోట్ల చక్రపాణి, పుల్ల అశోక్, ఎన్ రజిత, మహేష్, సంపత్, యాకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాఘవులు, పద్మలతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందకృష్ణ పర్యటనను విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** :ఈనెల 5న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పర్యటన ఉంటుందని, ఆయన పర్యటన ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ విజయం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణలో ఆగస్టు 1న వచ్చినటువంటి తీర్పును అనుసరించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సమీమ్ అక్తర్ రిటైర్డ్ జడ్జితో కమిటీ వేయడం జరిగిందన్నారు. 15 లక్షలు ఉన్న మాల ఉప కులలకు ఐదు పర్సెంట్ రిజర్వేషన్లు, 33 లక్షల పైచిలుకు ఉన్న మాదిగ ఉప కులాలకు 9 ఇవ్వడం పట్ల పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరో పోరాటానికి తెరలేపారని, మాదిగలకు 11 రిజర్వేషన్లు ఇవ్వాలనే డిమాండ్ తో తెలంగాణ రాష్ట్రంలో లక్షల డప్పులు వేల గొంతులు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో వేలాది కార్యకర్తలతో కళాకారులతో మహా ప్రదర్శనలు చేయడానికి సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని, అందులో భాగంగా భూపాలపల్లి జిల్లాకు ఈనెల 5న ఉదయం 10 గంటలకు భూపాలపల్లి జిల్లాకు రానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు మహా ప్రదర్శన ర్యాలీ ఉంటుందని కావున మాదిగ కళాకారులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంవైఎస్, ఎంఎంఎస్ అనుబంధ సంఘాలు, అభిమాన సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామము నుండి డప్పులతో కదలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబాల చంద్రమౌళి మాదిగ కోరారు.

## గోల్డ్ మెడల్స్ సాధించిన పిఎస్‌పి కళా నిలయం విద్యార్థులు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్** : ములుగు జిల్లా మేడారంలో జరిగిన 7వ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో వరంగల్ హంటర్ రోడ్డు పీఎస్‌పీ కళా నిలయం విద్యార్థులు వేర్వేరు విభాగాల్లో వెండి, బంగారు మెడల్స్ సాధించారని పీఎస్పీ కళా నిలయం కోచ్ ఎండీ యాకూబ్ పాషా తెలిపారు. అశ్వత్ పండు ఇమాన్ష్, ప్రభాకర్ సిద్ధార్థ్, గౌతమ్, ప్రభాస్, బేబీ వివేక్‌లు అత్యంత ప్రతిభ కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించిన విద్యార్థులను పీఎస్పీ కళా నిలయం ఫౌండర్ సతీష్‌కుమార్ పుష్పలతలు అభినందించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు కరాటే కోచ్ పాయం సురేష్ నిర్వహించారు.చోటాకాన్ రాష్ట్ర అధ్యక్షుడు ఊరుగొండ చంద్రశేఖర్, సీనియర్ కరాటే మాస్టర్లు ఖమ్మంకు చెందిన ఎండీ గఫూర్, ఎండీ ఖాసీం, కరీంనగర్ జిల్లాకు చెందిన భూసారపు బాపూరావు, వరంగల్ జిల్లాకు చెందినరవి, పరమేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ దంపతులు కోటగుళ్ళకు బంగారు ఆభరణాలు బహుకరణ



**ప్రజాపక్షం/గణపురం**:గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు రూ. ఒక లక్ష 21 వేల విలువైన రెండు బంగారు గొలుసులను గణపురం మండల కేంద్రానికి చెందిన అట్లూరి జగన్ మోహన్ రావు ఉదయలక్ష్మి దంపతుల కూతురు, అల్లుడు అమెరికాలోని కాలిఫోర్నియా షానోజ్ లో నివాసం ఉంటున్న ఉయ్యూరు రామకృష్ణశిల్పా చౌదరి దంపతులు సోమవారం స్వామివారికి అమ్మవారికి బహుకరించారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం బంగారు అభరణాలను స్వామివారికి అమ్మవారికి అలంకరించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి బంగారు అభరణాలు అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## నూతన దంపతులను ఆశీర్వదించిన భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** :భూపాలపల్లి నియోజవర్గంలోని వివిధ గ్రామాలల్లో జరిగిన పలువురి వివాహ వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలు, కుంటుంబ సభ్యులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డలో బోనాల సంపత్ కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. మొగుళ్ళపల్లి మండలం పోతుగల్ గ్రామంలో అన్నారపు నర్సయ్య కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు. కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాక గ్రామంలో ఒంటేరు రాకేష్ కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు. కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి గ్రామంలో సైకి సదయ్య ముదిరాజ్ కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు. కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి గ్రామంలో బగ్గని లింగమూర్తి కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు. కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి (మైదాకులపల్లి) గ్రామంలో చిలుక రాజన్న కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొని కొత్త దంపతులను ఎమ్మెల్యే గండ్ర ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఆకుల మహేందర్ తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి వాహనాల కిరాయి రేట్లు పెంపు

### వాహనాల అధ్యక్షుడు నద్దునూరి సుదర్శన్

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి**: నేటి నుంచి వాహనాల ట్రావెల్స్ రేట్లు పెంచడం జరుగుతుందని ట్రావెల్స్ అధ్యక్షుడు నద్దునూరి సుదర్శన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ, పరిస్థితులకు వాహనాలు ఎక్కువగా ఉండటం వలన ఈఎంఐ కట్టడం ఉండటానికి చాలా ఇబ్బందిగా ఉన్నందున పరిస్థితులు చాలా విపరీతంగా పెరిగాయని వాహనాలకు కిరాయిలు రాక ఇబ్బందులు పడుతున్నామని అందువల్ల రేట్లు పెంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురదు యం.ఏ ఆరీఫ్, ఉపాధ్యక్షుడు సాదు రాజు, కోశాధికారి గోపాల ఓదేలు, కార్యదర్శి లొడారి మణి కుమార్, సలహాదారు ఇమ్మడి మధు, సభ్యులు గెల్లు నరేష్, జక్కుల వంశీ, ఇమ్మడి రాకేశ్, జక్కుల రాజ్ కుమార్, దానబోయిన రవి, నవీన్ ఒల్లెపు, జగ్గాని సతీష్ పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పేట పాఠశాలకు డిజిటల్ ప్రొడక్టర్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో ఉన్న స్కూల్ విద్యార్థులకు ప్రియ నేస్తం ట్రస్ట్ పౌండర్ పింగిలి నాగరాజు డిజిటల్ ప్రొడక్టర్ ను అందజేశారు. ఇది విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. లక్ష్మీదేవి మండల ప్రజా పరిషత్ పాఠశాలకు నేస్తం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు రూ.25000 లు విలువచేసే ఆల్ ఇన్ వన్ డిజిటల్ ప్రొడక్టర్ అందజేయడం గొప్ప తహాసిల్దార్ విషయం అని అన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. లక్ష్మీదేవి పేటలో ని పాఠశాలకు డిజిటల్ బోధన కోసం ఉపాధ్యాయులు కోరగానే ప్రియనేస్తం ట్రస్ట్ ఫౌండర్ పింగిలి నాగరాజు ప్రొజెక్టర్ను అందించడం అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లాలో నిరుపేద విద్యార్థుల అభ్యున్నతి కోసం నాగరాజు చేస్తున్న సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చే వారిని వారికి విలువలతో కూడిన విద్యను అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలని, ఆయన ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇందుకు గాను ప్రతి పాఠశాలలో ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి అందులో వివరాలను నమోదు చేయాలని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో వెంకటాపూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్నం భోజనము వండి పెట్ట మహిళలకు డ్రెస్ కోడ్ ఏర్పాటు చేస్తానని ఇందుకుగాను స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు. ప్రియనేస్తం ట్రస్ట్ ఫౌండర్ పింగిలి నాగరాజు మాట్లాడుతూ, లక్ష్మీదేవి పేట పాఠశాల దిన దినం అభివృద్ధి చెందుతుందని విద్యార్థుల నమోదుకు ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన సూచించారు. తన వంతుగా విద్యార్థులకు ఎలాంటి అవసరం ఉన్న అవసరం తీర్చేందుకు తాను ముందు ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ, తమ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు శాతం పెంచడంలో కృషి చేస్తున్నారని అన్నారు. అందుకు నిదర్శనమే ఎంపీపీ ఎస్ లక్ష్మీదేవి పేట పాఠశాల అని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తున్నామని ప్రతిరోజు సాయంకాలం వ్యాయామ విద్యను సైతం ప్రోత్సహిస్తూ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్నామని ఆయన తెలిపారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థులు పాఠశాలకు రానిచో వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను రెగ్యులర్గా పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎండి సర్వర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజేందర్, మాదిగ కార్యకర్త అలుగోది శ్రీకాంత్, సీనియర్ ఉపాధ్యాయులు సలేంద్రం, సాంబయ్య, అంగన్వాడీ టీచర్ మద్దెల సంధ్య, ఆయా స్వరూప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలంలోని ఎన్కపల్లిలో నిషేదిత గుడుంబా పట్టుకున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని ఎన్కపల్లి గ్రామంలో నిషేదిత గు డంబా విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా గ్రామంలోని ఓ ఇంట్లో 10 లీటర్ల గుడుంబా దొరికినట్లు తెలిపారు.గుడుంబాను స్వాధీనంచేసుకుని ఒకరిపై కేసు నమోదు చేసినట్లువివరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టియుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్



**ప్రజాపక్షం/గూడూరు:** టీ యు టి ఎఫ్ జీల్లా ప్రధాన కార్యదర్శిగా బోడ రమేష్ నియామకం అయ్యారు మమబూబాబాద్ జీల్లా గూడూరు మండలం పాఠశాలలో పని చేస్తున్న బోడ రమేష్ ఈ ఆవకాశం రావడంతో సంతోషంగా ఉందని తోటి ఉపాధ్యాయులు సంతోషం ఉందని వ్యక్తం చేస్తున్నారు. అనేక సాంఘుక కార్యక్రమాలు పాల్గోన్న రమేష్ సేవ తాత్పుర్థ అనే భివంతో ఉండడం అందూ హర్షించ దగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా బోడ రమేష్‌కు ప్రధానాపాధ్యాయులు బోల్లం గోపి ఉపాధ్యాయుని ఎపాధ్యాయులు సన్మానం చేయడం జరిగింది అనంతరం రమేష్ మాట్లాడుతూ ఉపాద్యాయుల సమస్యలు మురియు విద్యార్థులు సమస్యలు ఏమైనా సంఘుసాకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కంచే విధంగా చూస్తానని అన్నారు. ఈ పదవి నాకు ఇచ్చిన రాష్ట్ర మరియు జీల్లా బాద్యలకు ధన్యవాదాలు తెలిపారు

# దళితుల భూములకు రక్షణ కల్పించాలి



**ప్రజాపక్షం/వాజేడు:**దళితుల భూములకు ప్రభుత్వం, రెవిన్యూ యంత్రాంగం రక్షణ కల్పించాలని ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర నాయకుడు వావిలాల స్వామి మాదిగ అన్నారు. ఈ విషయమై సంఘటనా స్థలానికి ఎమ్మార్పీ ఎస్ నాయకులతో కలిసి సోమవారం స్వయంగా వెళ్లి పరిశీలించి మాట్లాడుతూ మండలంలోని అరుణాచల పురం గ్రామంలో చప్పిడి లాలయ్య అను వ్యక్తి గత 50 సంవత్సరాల నుండి సర్వే నెంబర్ 21 లో గల 8 ఎకరాల 60 సెంట్ల భూమిలో వ్యవసాయం చేస్తూ నలుగురు పిల్లలతో సహజీవనం చేసుకుంటూ ఆ భూమే జీవనాధారంగా బతుకుతున్న ఎస్సీ దళిత నేతకాని కులానికి చెందిన చప్పిడి లాలయ్య భూమిని కొంతమంది వ్యక్తులు సర్వేనెంబర్ 21 లో 8 ఎకరాల 60 సెంట్లు భూమి మాది అని దొంగ చాటున మండల సర్వేయర్ ను తీసుకొని వచ్చి భూమిని కొలిపించే ప్రయత్నం చేస్తున్నారని, ముందస్తు సమాచారం ఇయ్యకుండా భూమి మీదకు వచ్చి భూమి హద్దులు కొలుస్తార అని, తహసిల్దార్ అనుమతి లేకుండా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేకుండా వచ్చి దళితులైన వారిపై దౌర్జన్యము చేస్తున్నారని, కావున మండల రెవెన్యూ అధికారులు ఈసమస్యను గుర్తించి ఇకనుండి అయిన కొందరు వ్యక్తులు చేస్తున్నటువంటి అవాస్తవాలను నమ్మి గతం నుండి వ్యవసాయం చేసుకున్నటువంటి భూమి మీద ఆధారపడి బ్రతుకుతున్న దళిత కుటుంబాలను ఆదుకొని వారికి తగు న్యాయం చేయాలని తహసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఈప్రాంతంలో జీవిస్తున్నటువంటి ఆదివాసులతోపాటు దళితులకు కూడా ప్రాధాన్యత కల్పించాలని, ప్రజాసంఘాలను, ప్రజాస్వామిక వాదులందరిని కోరారు.

# స్పెషల్ డ్రైవ్ జిల్లాలో స్కానింగ్ సెంటర్ల తనిఖీ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోగల అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్లను స్పెషల్ డ్రైవ్ పిసిపిఎన్‌డి కమిటీ మెంబర్స్ కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో ఆర్ఆర్ డయాగ్నస్టిక్స్, లక్ష్మి డయాగ్నస్టిక్స్, కిరణ్ హాస్పిటల్, యోధ హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్ లో స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. డిసెంబర్, జనవరి ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను ఫారం ఎఫ్ రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు. స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులకు లింగనిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ మధుసూదన్, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఉమెన్ తహసిల్దార్ శ్వేత, ఉమెన్ పోలీస్ ఆఫీసర్ శ్రీలత, సఖి కన్సల్టెంట్ గాయత్రి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు అర్హత సాధించిన అక్షయ



**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట మండలంలోని మహేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కి మహేశ్వరం గ్రామ విద్యార్థిని పోగుల అక్షయ అర్హత సాధించారు. ఎనిమిదో తరగతికి చెందిన పోగుల అక్షయ స్కాలర్ షిప్ కోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం స్వరూప తెలిపారు. ఈవిద్యార్థికి తొమ్మిదో తరగతి నుండి ఇంటర్ పూర్తి అయ్యే వరకు ప్రతీ ఏటా రూ.12వేలు నగదును ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోగుల అక్షయని హెచ్ఎం స్వరూప,ఉపాధ్యాయ బృందం అభినందించారు. మిగతా విద్యార్థులు అక్షయని స్పూర్తిగా తీసుకుని స్కాలర్ షిప్ లు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అర్జున్ సాగర్, వేణు బాబు, శ్రీలత, రాజేశ్వరి, రమేష్, రేఖ, శ్రీలత, కరుణాకర్ పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి: ఎస్ఐ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** శాంతిభద్రతలకు ప్రజలందరూ సహకరించాలని ఎస్సై పవన్ కుమార్ సూచించారు.సోమవారం మండలంలోని ఎన్కపల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం వాహనాలను తనిఖీ చేసి సరైన ధృవీకరణ పత్రాలు,నబర్ ప్లేట్లు లేని వాహనాలకు జరిమానా విధించారు.అనంతరం గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని, మద్యం త్రాగి వాహనాలు సడపరాదని,మైనర్లకు వాహనాలుఇవ్వకూడదని అన్నారు.గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.కాటారం మహాదేవపూర్ పరిధిలోని అడవులలో పెద్దపులి సంచరిస్తుందని అటవీశాఖ అధికారులు గర్తించినందున గ్రామస్తులు అడవిలోకి వెళ్లకూడదని సూచించారు.నిషేదిత పదార్థాలు గుడుంబా,గుట్కాలను ప్రోత్సహించడం,విక్రయించడం చేయకూడదని ఎవరైనా అలాంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఉన్నతంగా చదివుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పున్నం,సిబ్బంది చంద్రమోహన్,తిరుపతి,తెలంగాణ స్పెషల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ ప్రీ ఫైనల్ సమయం మార్పు సరైనది కాదు



**ప్రజాపక్షం/నెక్కొండ:** పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష సమయాలు మార్పు చేయడం సరైన విధానం కాదని రంజాన్ మాసం చూపి ఇలా చేయడం ఎంత వరకు సమంజసం అర్థం కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి ఏ విద్య వేత ఇలాంటి సలహా ఇచ్చారు. తెలపాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిప్పారపు రమేష్ డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సమర్పించారు. ఎండల తీవ్రత పెరిగిన దృశ్య విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటారని విద్యాశాఖ మరోమారు ఆలోచించి రంజాన్ మాసాన్ని చూపిస్తూ చేసిన మార్పు రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, హరీష్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెరిట్ స్కాలర్ షిప్ ఎంపికైన విద్యార్థులు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** జాతీయ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) లో బాగంగా గత సంవత్సరం నవంబర్ 24 తేదీన 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన స్కాలర్ షిప్ పోటీ పరీక్ష లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట నుండి ముగ్గురు విద్యార్థులు ఎం. మహేందర్, బి. సహస్ర, ఎం. డి సమీరా లు ఎంపిక కావడం వలన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు, ఉపాధ్యాయులు వారిని అభినందించడం జరిగింది. ఈ పథకంలో ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాలకు గాను( ప్రతి సంవత్సరం రూ. 12000/ చొప్పున )రూ. 48000/మంజూరు చేయబడతాయన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కాంతారావు మాట్లాడుతూ ఈ లాంటి పోటీ పరీక్షలలో పాల్గొనడం వల్ల విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెంపండడమే కాక పోటీతత్వాన్ని అలవర్చు కోవడానికి ఉపయోగ పడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాజేష్, సౌరి అసంతీన, రాధిక, సురేష్ కుమార్, రవీందర్ రెడ్డి, రవి, రాజమౌళి, రమేష్, సుజాత, నిర్మల, స్వామి, స్వరూప, పద్మ, శ్రీలత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/శివ్వంపేట:**శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు అనారోగ్యంతో మృతిచెందడంతో సోమవారం జరిగిన అంత్యక్రియలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీ తాలక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు మృతి విచాకరమని సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు చింతస్వామి, నాయిని దామోదర్‌రెడ్డి, పోచాగౌడ్, కమ్మరి సురేశ్, సంద్ర సుధాకర్, పిల్లి మధు, బబ్బురి వెంకటేశ్, గ్రామస్థులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/రేగొండ:** గొరికొత్తపల్లి మండలం చిన్నకోడేపాక గ్రామంలో 2002 2003 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున జెడ్‌పిఎస్ఎస్ చిన్నకోడేపాక గ్రామంలో చాలా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 22 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులు ఆనాటి చదివిన రోజులను, జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో స్కూలుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు వారు చేస్తున్నటువంటి వృత్తిని, కుటుంబ వివరాలు ఒకరికొకరు పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు సాంబలింగాచారి, నరేందర్ రెడ్డి, యాదగిరి, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు కుటుంబానికి, రెడ్డిపల్లి రామమ్మ పారిశుద్ధ్య కార్మికురాలు అనారోగ్యంతో మృతిచెందగా సహచరుల ద్వారా విషయం తెలుసుకున్న నీలం మదు రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. బీజేపీ మండలాధ్యక్షులు పెద్దపులి రవి రూ. 6వేలు, బుర్ర మురళీగౌడ్ రూ. 10వేలు, బబ్బురి వెంకటేశ్ రూ. 1500 ఆర్థియ సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చింతస్వామి, దాసరి నర్సమ్మదుర్గయ్య, సుదర్శన్, బీజేపీ గ్రామకమిటి అధ్యక్షులు బొద్ది శ్రీనివాస్‌గౌడ్, ఉన్నారు.

## వివాహిత అదృశ్యం...

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓ వివాహిత అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై మదుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన గొల్ల నాగరాజు, పవిత్ర(19)లు భార్యభర్తలు. వారికి ఏడు నెలల క్రితం వివాహం జరిగింది. వివాహం తరువాత బాగానే ఉన్నా ఈ నెల 2వ తేదిన పవిత్ర తన అమ్మగారి ఇంటినుంచి ఫోన్ తెచ్చుకోవడంతో భర్త నాగరాజు ఫోన్ ఎందుకు తెచ్చుకున్నావని, నేను కొనిస్తానని చెప్పాను కాదా అంటూ భార్యపై కోపం పడడంతో ఇద్దరు మద్య గొడవ జరిగింది. అతెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద వెతికినా ఆచూకి లేకపోవడంతో భర్త నాగరాజు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని ఎస్సై తెలిపారు.

# నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ నాయకులు, మెదక్ పట్టణ మాజీ కౌన్సిలర్ అరునార్తి వెంకట రమణ పుట్టిన రోజు వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో మిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయుల సత్కారాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై వెంకటరమణకు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నమ్మకంతో పని చేసే ప్రతి నాయకులకు, కార్యకర్తలకు మైనంపల్లి కుటుంబం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు, పార్టీకి సేవ చేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. వెంకటరమణ బర్త్ డే సందర్భంగా మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు దగ్గర నుంచి వెంకటేశ్వర గార్డెన్ వరకు భారీగా బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో మెదక్, నిజాంపేట్, శంకరంపేట్, హావేలి ఘనపూర్, పాపన్నపేట్ మండలాల నుంచి వందల మంది యువకులు పాల్గొన్నారు. ఈ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు గణపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు వీరేశం, నాయకులు రాగి అశోక్, బొద్దుల కృష్ణ, వసంత్ రాజ్, గంగాధర్, సంఘ శ్రీకాంత్, సుభాష్ చంద్రబోస్, వైశ్య సంఘం బాధ్యులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో హైనా దాడిలో లేగదూడ మృతి



**ప్రజాపక్షం/చిగురుమామిడిః** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన చీకుట్ల రాజు అనే రైతుకు చెందిన లేగదూడపై హైనా దాడి చేయగా మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. రోజువారీ మాదిరిఅనే తన వ్యవసాయ పొలం వద్ద లేగదూడను కట్టివేసి ఇంటికి వెళ్లి తిరిగి సోమవారం తెల్లవారుజామున బావి వద్దకు వెళ్లేసరికి లేగ దూడను హైనా చంపిన ఆనవాళ్లను గుర్తించామని రైతు కుటుంబం బోరున విలపించారు. బాధిత రైతు వెంటనే ఫారెస్ట్ అధికారులతో పాటు, పశువైద్యాధికారి సాంబరావుకు సమాచారం అందజేసినట్లు చెప్పారు. రెండు సంవత్సరాల లేగ దూడ దాదాపు రూ.25 వేల విలువ ఉంటుందని బాధిత రైతు రాజును ప్ర భుత్వం తప్పకుం డా ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు. రైతులు తమ పశువులను కంచె ఏర్పాటు చేసుకుని అందులో ఉంచాలని, పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారి శేఖర్ రైతులకు సూచించారు. ఈ ప్రాంతంలో హైనా దాడులు ఎక్కువ సంఖ్యలో జరుగుతున్నాయని, రైతులు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ గా ఆయేషా, అడిషనల్ కలెక్టర్ చరణ్, డీఈవో గా కిరణ్, ఎంఈఓ గా సభా, హెచ్ఎం గా సంతోష్, ఉపాధ్యాయులుగా ప్రవీణ్, కీర్తన, కావేరి, చామంతి, శృతి అశ్విని, రాకేష్, ఫైజాన్, సోను, తదితరులు వ్యవహరించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాహేశ్వర్, వెంకటేశం, అంజా గౌడ్, ప్రవీణ్, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణకాంత్, మోహన్ రావు, యాదయ్య, మంగ నర్సింలు, శ్రీహరి, రియాజ్, భట్టు నాగరాజు, రజిత, కవిత, ఇందిరా, పద్మ తదితరులు వారి పని తీరును పర్యవేక్షించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

**కుర్తివాడలో పాఠశాలలో స్వయంపాలన**

మండల పరిధిలోని కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా దీక్షిత, జిల్లా కలెక్టర్ గా రమ్య, అడిషనల్ కలెక్టర్ గా ఇమ్రాన్, ఆర్జెడిగా కావ్య శ్రీ, డీఈవోగా సతీష్, ఎంఈఓ గా శ్రీహారిక, ప్రధానోపాధ్యాయులుగా అభినయ్ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అభినందించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు



**ప్రజాపక్షం/గజ్వేల్:** వర్గల్ మండల కేంద్రంలో సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి గౌడ సంఘం ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, హోమాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు జరగనుండగా, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కాగా ఆలయం వద్ద శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం, మహిళల బోనాల సమర్పణ, వన భోజంన తదితర కార్యక్రమాలు జరగనున్నట్లు క్షేత్ర నిర్వాహకులు, మాజీ జెడ్పిటిసి తాళ్ల సుధారాణి ప్రభుదాస్ గౌడ్ పేర్కొన్నారు. కాగా మొదటి రోజు జరిగిన ఉత్సవ అంకురార్పణ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మక్తాల యాదగిరి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ గజ్వేల్ ప్రవీణ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు కొండల్ గౌడ్, సంఘం నేతలు జహంగీర్ గౌడ్, మహేందర్ గౌడ్, బిక్షపతి గౌడ్, సురేష్ గౌడ్, కిష్టయ్య గౌడ్, ఎల్లెందర్ గౌడ్, పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పిటిసి

**ప్రజాపక్షం/గజ్వేల్:** మాజీ ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ ను సోమవారం గజ్వేల్ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కెసిఆర్ ను సత్కరించి అరుణాచల క్షేత్ర ప్రసాదాన్ని అందించారు. కాగా కేసీఆర్ జన్మదింన పురస్కరించుకొని అరుణాచల క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మాజీ జడ్పిటిసి డాక్టర్ మల్లేశం పేర్కొన్నారు. అలాగే కెసిఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని అరుణాచల దేవున్ని ప్రార్థించినట్లు వివరించారు.

## నిజాంపేట నుండి మెదక్‌కు బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/నిజాంపేట్:** మెదక్ మాజీ కౌన్సిలర్ వెంకటరమణ పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట మండల కేంద్రం నుండి సోమవారం కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున మెదక్ పట్టణానికి బైక్ ర్యాలీతో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెంకటరమణ అన్న పుట్టినరోజు సందర్భంగా మెదక్ లో భారీ ఎత్తున నిర్వహించే బైక్ ర్యాలీలో పాల్గొనేందుకు నిజాంపేట మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్, మహేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కాస రాజేశం, చింతల నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు గ్రామానికి చెందిన గంగన్నోల్ల రత్నయ్య (55) కూలీ పనులు చేసుకుంటున్నాడు. ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసి అదే గ్రామంలో తన కూతురి ఇంటి వద్ద ఎవరు లేకపోవడంతో కూతురు ఇంట్లో నిద్రించేందుకు వెళ్లాడు. సోమవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో స్థానికులు చూడగా రత్నయ్య ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. తన తండ్రి మృతిపై అనుమానం ఉందని కూతురు ఉషాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మండల బిజెపి ఉపాధ్యక్షులుగా బాలకిషన్

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** వెల్దుర్తి మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షునిగా ఆరెగూడెం గ్రామానికి చెందిన కుస్తీ బాలకిషన్ ముదిరాజ్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు పడిగే దాసు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని బిజెపి పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చెంది నర్సింలు, కోదండ శేఖర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కర్రే వెంకటేష్, మాజీ ఎంపిటిసి శివ రాములు, మండల నాయకులు గోనయ్య, యుగేందర్, నాగరాజ్, వెంకటేష్, నర్సింలు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు



**ప్రెజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి న్యత నిస్తూ పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జడ్పీసీఈఓ జానకిరాంరెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 37 పిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులు తమ సమస్యలను జడ్పీసీఈఓ తో పాటు డి.ఎం. సివిల్ సప్లై రాజేశ్వర్ డిపిఓ సాయిబాబా కలెక్టరేట్ ఏఓ పరమేష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ క్యాక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభ్యాసన సామగ్రి పంపిణీ

**ప్రజాపక్షం /పటాన్‌చెరు:** క్షత్రియ యూత్ ఫెడరేషన్ (కె.వై.ఎఫ్) హైదరాబాద్ ఆద్వర్యంలో మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామ రాజు పేరు మీద ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి చదువుతున్న 3500 విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంఫిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో క్షత్రియ ఫెడరేషన్ ఆద్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ జామెట్రీ, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమీన్ పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, స్థానిక మాజీ వార్డు కౌన్సిలర్ సదువు మల్లేశ్, ప్రిన్సిపల్ మైపాల్ రెడ్డి, పాఠశాల సిబ్బంది క్షత్రియ ఫెడరేషన్, సభ్యులు సుదీర్, రాజు ,చైతన్య వర్మ, జంపన ప్రశాంత వర్మ, రవితేజవర్మ, కిరణ్ వర్మ, కృష్ణం రాజు, వత్సనాయి రాము రాజు, చిలువురి సతీస్ రాజు ,పవన్ రాజు, నడింపల్లి, కృష్ణం రాజు, పెద్రరాజు, వర్మ, త్రినాథ్ వర్మ, శ్రీనివాస్ రాజు, రామ కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు పరీక్షలను రాయాలని అవోపా (ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్) మండల శాఖ అధ్యక్షులు సురేష్ అన్నారు. మండలంలోని టీబీ తండా శివారులో గల మా ఇల్లు ప్రజాధరణ ఆశ్రమంలో ఇంటర్, టెన్త్ చదువుతున్న విద్యార్థులకు సోమవారం అవోపా మండల శాఖ ఆధ్వర్యంలో పరీక్షల మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు గాదె ఇన్నయ్య పుష్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆవోపా అద్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నపుడే ఎవరైతే సమయాన్ని వృథా చేయకుండా ఇష్టపడి చదువుతారో వారే జీవితంలో గొప్పస్థానాలను చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా ఉపాధ్యక్షులు బెలిదె చందర్, దొడ్డ రాజ్‌కుమార్, అర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి దాంశెట్టి సోమన్న, గ్రామశాఖ అధ్యక్షులు బోనగిరి శ్రవణ్‌కుమార్, బజ్జూరి సంతోష్, బజ్జూరి సుధీర్, బెలిదె హరిశంకర్, పట్టూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన చెన్నూరు విద్యార్థులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన పెద్ది హర్షిణి, ఉజ్వల్‌లు కరాటే విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. ఇటీవల చెన్నైలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నిర్వహించింది. అందులో పాల్గొని తమ ప్రతిభతో గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ సంపాదించారు. ఈ చిన్నారులు హైధరాబాద్‌లోని బోడుప్పల్ లో ఓ ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్నారు. బోడుప్పల్ షోటో కాన్ కరాటే క్లబ్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్, లావణ్య, క్లబ్ ఫౌండర్ అండ్ డైరక్టర్ నగేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, బోధి వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్స్ అందజేశారు. దీంతో విద్యార్థులను కుటుంబ సభ్యులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# పాఠశాలలో న్యాయ అవగాహన సదుస్సు




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిది:** మహాత్మా జ్యోతి పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ఇంద్రేశం పటాన్ చెరువు మండలనందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ఆద్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టాలపైన అవగాహన ఉండాలన్నారు. అందరు క్రమ శిక్షణగా ఉండాలన్నార. న్యాయ వ్యవస్థలో ఏలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అదే విధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలన్నారు. పరిసరాలను పరిశుభ్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలన్నారు. మహిలా సాదికరత సాదించడం కోసం ఈ మహిళా దినోత్సవ కార్యక్రమాలు జరుపుతున్నామని విద్యార్థులకు ,ఉపాద్యాయుల న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైన న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం సంగారెడ్డిని సంప్రదించాలని జడ్జీ విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత ఎలా ఉండో తెలుసుకున్నారు. అక్కడ హాస్టల్ వార్డెన్, పిల్లలకు అందించే తిండి వసతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ పటాన్చెరు సబ్ ఇన్స్పెక్టర్ కుర్షీద్ ప్రిన్సిపాల్ నాగజ్యోతి ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఆహారం విభజిస్తుంది ఏకం చేస్తుంది



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** ఆహారం కేవలం జీవనోపాధి కంటే చాలా ఎక్కువ అని అది మద్యవర్తిత్వం చేస్తుంది. విభజిస్తుంది. ఏకం చేస్తుంది సహజీవనాన్ని అనుమతిస్తుందని న్యూఢిల్లీలోని జవహార్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాయలంలోని చరిత్ర ఆద్యయన కేంద్రం ప్రొఫెసర్ ఆర్ మహాలక్ష్మి పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆప్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆద్వర్యంలో అన్న ం బ్రహ్మోపస్ట్ అనే అంశంపై సోమవారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు. డాక్టర్ మహాలక్ష్మి ఉపన్యాసం ఆహారం యొక్క అందమైన చరిత్రను లోతుగా పరిశీలించడమే కాక అంతరాలు, లింగం, సామాజిక సాంస్కృతిక గతిశీలతతో సింహన లోకం చేసింది .తమిళం ,సంస్కృతం, పాళీ భాషల మూలాల నుంచి సేకరించిన ఆదారాల ద్వారా ఆహారాన్ని ఎలా సేకరిస్తారు. ఎవరికి అందుబాటులో ఉంటుంది. అది సంస్కృతి గుర్తింపునకు రూపొందించే లోతైన మార్గలను పరిశీలించింది. వంటకాలలో ప్రాంతీయ వైవిద్యాలు కొనసాగింపు రెండింటినీ ప్రతిభింబిస్తాయి. విభిన్నమైన తయారీ వినియోగం శైలులు కాలక్రమేణా అభివృద్ధి చెందుతాయని ప్రొఫెసర్ మహాలక్ష్మి పేర్కొన్నారు. ఆహార సంప్రదాయాలు స్థిరమైనవి, మారవు అనే భావనకు విరుద్ధంగా భారత ఉపఖండం లోపల వెలుపల బాహ్య పరస్పర చర్యల ద్వారా పాక శాస్త్ర పద్దతులు నిరంతరం ఎలా ప్రభావిమవుతాయో ఆమె వివరించారు. ఆహారం యొక్క లోతైన సాంకేతిక తాత్విక కోణాలను ప్రొఫెసర్ మహాలక్ష్మి ప్రస్తావిస్తూ సంక్లిష్టమైన తాత్విక ఆలోచనలకు ఆహారాన్ని ఎలా పారూప్యంగా ఉపయోగించారో వివరించడానికి ఆమె వేదాలు, ఉపనిషత్తులు ,నాట్యశాస్త్రం, వంటి గ్రంథాలను ప్రస్తావించారు. భరతముని నాట్యశాస్త్రాని ఉటంకిస్తూ రుచి అనేది కేవలం ఇంద్రయ అనుభవం మాత్రమే కాదు భావోద్వేగాలు ,అర్థా యొక్క సూక్ష్మ మైన పరస్పర చర్య అని ఆమె సూత్రీకరించారు. వివిధ మాంసాలతో వండిన బియ్యం ఆహార తయారీకి లోతైన ఆచార ప్రాముఖ్యత కలిగిన ఆశ్వమేద వంటి ఆచారాలను ఆమె వివరించారు. ఆహారం యొక్క అభివృద్ధి చెందుతున్న అవగాహనాలను ముఖ్యంగా ఆధునిక యుగంలో ఆహారం విరివిగా లభించడం పెరుగుతున్న ,అసమానతలు, వినియోగ పద్దతుల చుట్టూ ఉన్న సంఘర్షణలతో కలిసి ఉంటుందని ప్రొఫెసర్ మహాలక్ష్మి , తన ముగింపు వ్యాఖ్యలతలో పేర్కొన్నారు. చరిత్రకారులుగా గతాన్ని అర్థం చేసుకోవడానికి మాత్రమే కాకుండా వర్తమానం , భవిష్యత్తు గురించిన కథనాలను రూపొందించడానికి కూడా ఆహార చరిత్ర యొక్క విభిన్న కథనాలను ముందుకు తీసుకురావడం అత్యవసరమని ప్రొపెసర్ మహాలక్ష్మి నొక్కి చెప్పారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/హత్నూర:** హత్నూర మండల కాసాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ,ఉపాద్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు కలెక్టర్ ,డీఈఓ ఎంఈఓలుగా పాఠశాలలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాద్యాయులుగా చక్కటి పాఠశాలను భోదించారు. కలెక్టర్‌గా అఖిల్, సబ్ కలెక్టర్‌గా క్రాంతి, డీఈఓగా విఘ్నేష్, ఎంఈఓగా శ్రీనాథ్‌గౌడ్, పీడీగా రాఘవేందర్, లు పాఠశాలను సందర్శించి పరిశీలించడం తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్‌ఎంగా రిచితతో పాటు ఉపాద్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. విద్యార్థులను పాఠశాల ఇన్చార్జి ప్రదానోపాద్యాయులు గణేష్, అబినందించారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దత్తత్రేయ స్వామి పంచమ వార్షికోత్సహ నిర్వహణ

**ప్రజాపక్షం /సదాశివపేట:** సదాశివపేట పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు మందిర ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి శ్రీ దత్తత్రేయ స్వామికి ఉదయాన్నే వేద మంత్రాలతో ,మంగళ వాయిద్యాలతో స్వామి వారికి మేలు కొలుపు ,సుప్రభాత సేవ తదుపరి పళ్లు ఫలాలతో నారికేల పంచామృతాలతో ప్రత్యేకంగా రాఖేష్ దంపతులు ,బాలాజీ పంతులు ఆద్వర్యంలో శ్రీమతి ,శ్రీ బల్లేం భారతమ్మ, లక్ష్మయ్యలు స్వామి వారికి ప్రత్యేక అభిషేకం ,గణపతి పూజ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి మహిళలు పెద్ద సంఖ్యలో కళాశాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అమ్రాది మల్లన్న సమక్షంలో గీతా పారాయణం నిర్వహించారు ఇట్టి కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం మందిర ఆలయ ప్రాంగణం నుండి గాంధీ చౌక్ ,పురవీధుల గుండా దత్తాత్రేయ స్వామి పల్లకి సేవ నిర్వహించారు. వెంకటపూర్ భజన బృందంచే తెల్లవార్లు భజన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అదక్షులు ఎ. చిదానందం ,మునిపల్లి సత్యనారాయణ ఓదెల మాణిక్‌రావు, ఎం. చిన్నరాజు, గడ్డం ప్రభు వాదోని రాజు యస్ మనోహర్, బల్లెం రాజు మేఘ శేట్ జగదీశ్వర్ పంతులు ,సుధాకర్ రెడ్డి, శ్రీనాథ్, చిల్వేరి శేఖర్, రఘు , విజయ్ యాదవ్ ,రుమాండ్ల ప్రకాష్, శ్రీకాంత్ ముదిరాజ్, సోమ శంకర్, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, మండల విద్యాధికారి, గెజిటెడ్ హెచ్‌ఎంతోపాటు వివిధ సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా విద్యార్థులు తమ విధులను చక్కగా నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం విజయ, పాఠశాల ఉపాధ్యాయులు లలిత, సోమన్న, తిరుపతిరెడ్డి, నరేందర్‌లు పాల్గొన్నారు.

## ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలో ఎండిన పంటలను పూర్తిస్థాయిలో సర్వే చేసి ఒక ఎకరానికి రూ. 50వేల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు తహశీల్దార్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఎంతో పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తుంటే నీరు లేక పంటలు ఎండిపోయాయని, ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులతో సర్వే చేయించి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటి నాయకులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, నల్లతీగల శ్రీను, వేల్పుల రాములు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామానికి చెందిన ఎడ్ల నర్సయ్య ఇటీవల మృతిచెందడంతో స్వయం కృషి, కృషి పరపతి సంఘాల అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి స్వయం కృషి పరపతి సంఘం నుండి రూ. 4వేలు, కృషి పరపతి సంఘం నుండి రూ. 2వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు నల్లబెల్ల రాములు, వంగ రాజ్‌కుమార్, ఎండీ అబ్దుల్లా, రడపాక ఏలి, రడపాక రవీందర్, రడపాక బిక్షపతి, రడపాక హరిబాబు, ముచెర్ల రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ




**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో డీఎస్సీ2024 ద్వారా జిల్లాలో నియామకం పొందిన 114 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలలో వివిధ సబ్జెక్టులలో పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడం, ఎఫ్ఎల్ఎన్, సీసీఈ ద్వారా మూల్యాంకన విధానం, పాఠ్య ప్రణాళికల మీద పాఠశాలలో ఉపయోగించే రకరకాల యాప్‌ల గురించి ఈ శిక్షణ నిర్వహించారు. చివరిరోజు ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ హాజరై నూతన ఎస్జీటీ ఉపాధ్యాయులను ఉద్దేశించి సమసమాజ స్థాపనలో నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కో ఆర్డినేటర్ రఘుజి, సీఎంఓబి నరసింహారావు, పాల్గొన్నారు.

## డీజే సౌండ్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు-సీఐ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** వివాహ, ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుని, డీజేలను సీజ్ చేస్తామని పాలకుర్తి సీఐ జి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్, 10వ తరగతి, ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులో, ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దన్నారు. డీజే సౌండ్స్‌ను నడిపే ఆపరేటర్లపై, డీజే యజమానులపై వేడుకల కోసం డీజే సౌండ్స్‌ని మాట్లాడుకునేవారిపై కేసులు నమోదుచేసి డీజేలను సీజ్‌చేసి వారిని జైలుకి పంపించనున్నట్లు సీఐ హెచ్చరించారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని చెన్నూరు గ్రామంలో జి వెంకటయ్య ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 23 బస్తాల (7క్వింటాళ్ల) పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ లింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన నర్సింగాపురం తండాకు చెందిన భూక్య టిక్యపై కేసు నమోదుచేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది రాజ్‌కుమార్ ఉన్నారు.

## బెల్ట్‌షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కుర్చపల్లి గ్రామంలో దేవసాని శ్రీహరి అనే వ్యక్తి తన కిరాణ షాపులో మద్యం అమ్ముతూ బెల్ట్ షాపు నిర్వహిస్తుండగా షాపు వద్ద గొడవ జరుగుతుందన్న సమాచారం పోలీసులకు అందడంతో గ్రామానికి చేరుకున్న పోలీసులకు శ్రీహరి తన కిరాణ షాపులో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నట్లు తెలిసింది. దీంతో కిరాణ షాపులో ఉన్న రూ.20వేల విలువగల బీర్లు, విస్కీ బాటిల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న దేవసాని శ్రీహరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

## జీవితకాలం కోర్టుల చుట్టూ

**ప్రజాపక్షం/వేలేరు :** పలురకాల వివాదాల విషయాలలో కొందరు ఇరుక్కొని రోజురోజుకూ కక్ష్యలు పెంచుకుంటూ జీవితకాలం కోర్టుల చుట్టూ, పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ కేసులలో తిరుగుతూ విలువైన జీవితాలను మధ్యలోనే వదిలేయాల్సిన పరిస్థితులు నెలకుంటున్న తరుణంలో హనుమకొండ జిల్లా కోర్టులో (జెఎఫ్‌సిఎం)జాతీయ మెగా లోక్‌అదలాత్‌ను నిర్వహించడం జరుగుతోంది కనుక సంబందిత వారు హాజరై పలురకాల కేసులపై రాజీపడితె మీజీవితం రాజామార్గమేనని వేలేరు ఎఎస్ఐ కిషన్‌నాయక్ అన్నారు.ఈసంధర్భంగా ఎఎస్ఐ కిషన్ నాయక్ మాట్లాడుతూ ఈనెల 8 వతేదీన హనుమకొండ(జెఎఫ్‌సిఎం) జిల్లా కోర్టులో "జాతీయమెగాఅదలాత్ "ఉంది కనక పలుకేసులలో ఇరుక్కొన్న వారు రాజీపడి కేసులను మాఫీచేయించుకొని ఆనందమయమైన జీవితాలను గడుపాలని కోరారు.

## పాఠశాలో స్వయం పరిపాలన దినోత్సవం




**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో స్వయం పరిపారిన దినోత్సవం పోమవారం ఘనంగా జరిగింది. ఆ స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాద్యాయులు గా శివ రాత్రి నాగారాజు డీఈవోగా ధరవత్ దేవెందర్ వ్యవహరించడం జరిగింది.ఈ ఒక్క రోజు కార్యక్రమంలో విద్యార్థులు చక్కగా పాల్గొని ఉపాధ్యాయులుగా పాఠలు చెబుతూ తరగతి గదిలో ఉదుర్కోన్నటువంటి సంఘనలను విద్యార్ధులందరూ చెప్పడం జరిగింది తరగతి గదిలో పాఠం బోదించడం ఎంతో కష్టంతో కూడకున్నటువంటి విషయము అని మేము ఒక రోజు చెప్పాలంటేనే రెండు మూడు రోజుల నుండి ప్రిపేర్ అయ్యి ఒక 45 నియిషాలు చెప్పడానికి చాలా కష్టంగా అనిపించింది. అని విద్యార్థులకు చేప్పారు. స్వయం పరిపాలన దినోత్సవం భాగంగా తెలుగు ఉపాద్యాయులు గా వి నవిన్ వినోద్ కుమార్ ఏం రాజు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు ఆర్ చింటూ పాల్గోన్నారు.ఉపాధ్యాయులు స్టాలిన్ విశ్రీను జి వినయ్ జీ వర్షిత్ రఘ కిరణ్ నాగరాజు మి లోకేష్ బి రాహుల్ తదితరులు పాల్గోన్నారు.

## చట్టబద్ధతను అడ్డుకోవడానికి మాలలు పోరాటం చేయాలి



**ప్రజాపక్షం/రేగొండ:** ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను అడ్డుకోవడానికి ప్రతి ఒక్క మాల సోదరులు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో మిల్టెంట్ పోరాటం చేయాలని మాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నగంటి మధుకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలం లోని రేపాక గ్రామంలో తెలంగాణ మాల పోరాట సమితి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మధుకర్ మాట్లాడుతూ షమిమి అత్తర్ రిపోర్ట్ ఎందుకు బయట పెట్టడం లేదు అని ప్రశ్నించారు. మాలలను అణచి వేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. మందకృష్ణ మాదిగకు భయపడి దడువు పొడిగించామని మాల ఉపకుల మధ్య చిచ్చు పెడుతున్నారు అని అన్నారు. ప్రత్యక్ష యుద్ధానికి బయటకు రావలసిన ప్రతి ఒక్కరు మాల సైనికులై ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విరుద్ధంగా శాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలను అణిచివేస్తే ఊరుకోమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి ప్రతి మాల సోదరుడు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర నాయకులు జోగుల సమ్మయ్య, వేముల నరేందర్, గుత్తికొండ రాములు, పొనగంటి అశోక్, గూడెపు సదయ్య, భామండ్ల పెల్లి అశోక్, నాలుక అశోక తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సోమవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో డీసీపీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సిబ్బందికి తగు సూచనలు చేశారు. అదే విధంగా మండల కేంద్రంలోని వెలుగు గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను, ఇంటర్ పరీక్షల సెంటర్‌ను ఆయన సందర్శించారు. అనంతరం డీసీపీ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులకు దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐలు డి పవన్‌కుమార్, లింగారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ స్వరూప, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయ్యాలి



**ప్రజాపక్షం/నల్లబెలి:** గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పెట్టి ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసి అదుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారధదేవికి నల్లబెల్లి మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు . ఈ సందర్బంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నానబోయిన రాజారాం మాట్లాడుతూ అధికారులు ఉరుకులు పరుగులు పెట్టించి గ్రామాలలో అభివృద్ధి చేపట్టాలని లేకుంటే సస్పెండ్ చేస్తామని సర్పంచులను అప్పుల పాలు చేశారని చెప్పారు . వడ్డీలకు అప్పులు తెచ్చిపెట్టి వడ్డీలు చెల్లించలేని స్థితిలో ఉన్నమని సర్పంచుల నెత్తిమీద పెద్ద బండరాయి మాదిరిగా అప్పులు ఉన్నాయని కుటుంబాన్ని పోషించలేని పరిస్థితిలో ఉన్నాట్లు తెలిపారు . సిఎం సర్కార్ ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతి బకాయిలను వెంటనే విడుదల చేసి అదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లావుడ్యా తిరుపతి ,గూబ తిరుపతమ్మరాజు ,తంగెళ్ల నిర్మాళరవీంధర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు .

## మాజీ ఎమ్మెల్యేని ఓదార్చిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు సతీమణి వన్నాల విజయలక్ష్మి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందారు. కాగా సోమవారం హన్మకొండలోని వారి స్వగృహానికి పార్థివదేహానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ వెళ్లి విజయలక్ష్మి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వన్నాల శ్రీరాములు, వెంకరమణ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



**ప్రజాపక్షం/దామెర:** మండలంలోని దుర్గంపేట గ్రామ బీఆర్ఎస్ నాయకుడు ముత్యాల గణేష్ ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతుని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గందు రామకృష్ణ, జాకీర్ అలీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

